REGD. NO. A. 40 విడి ప్రతి 0-20 న. పై శుక్రవారం 15-7-60

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 29

## రాష్ట్ర ప్రభుత్వాలు దివాలా దీయవలసిందే!

—శ్రీ మెహతాబ్

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెలు, సమ్మెనుగూర్చి వ్యాఖ్యానిస్తూ, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్, వారు కోరే కనీసవేతనం యిచ్చినప్పుడు దాని ప్రభావం రాష్ట్రాలమీద వుండగలదని, రాష్ట్రాలుగూడా తన ఉద్యోగులకు ఆ జీతాలు యిచ్చేట్లుంటే అవి దివాలా దీయవలసిందేనని చెప్పారు.

## సేవకు సిద్ధమైన గవర్నర్లు, మంత్రులు

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంలో, తాము ఏపని చేయమన్నా రోజూ కొంతసేపు చేయగలమని పంజాబు గవర్నరు శ్రీ గాడ్గిల్, గుజరాత్ గవర్నర్ శ్రీ మెహ్దీ నవాజ్‌జంగ్ తెలియజేశారు. రోజూ వుదయం, సాయంకాలం ఒక్కొ గంట తాను మద్రాసులోని ఏ కేంద్ర కార్యాలయంలోనైనా పనిజేయగలనని మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తన సంసిద్ధతను తెలియజేశారు.

# ★ రెంటికీ చెడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులు! ★

# ఆశయం నెరవేరలేదు : సమ్మె సాఫల్యం చెందలేదు!!

—o—

## దేశశ్రేయస్సు విస్మరించినందుకు; పెద్దల హితవు పెడచెవిని పెట్టినందుకు చక్కని గుణపాఠం!

దేశశ్రేయస్సును విస్మరించినందుకు; ఆవేదనాపూరితమైన ప్రధాని విజ్ఞప్తిని, పెద్దల హితవును పెడచెవినిబెట్టి వ్యవహరించినందుకు సమ్మెలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వోద్యోగులకు చక్కని గుణపాఠం జరిగింది. సమ్మెకు పూనుకొని ప్రభుత్వ, ప్రజల సానుభూతిని కోల్పోయారు. ఆశయం నెరవేరలేదు; సమ్మె సాఫల్యం జెందలేదు.

ఒక్క బొంబయి, కలకత్తానగరాలలో, చెదురుగా అచ్చటచ్చటాతప్ప, కేంద్ర ప్రభుత్వానిక చెందిన అన్నిశాఖలు–రైళ్లుగూడా–మామూలుగా పనిజేస్తున్నవి. 14 తేది సానుభూతి సమ్మెగూడా విజయవంతం కాలేదు కాబట్టి, అసలు సమ్మె ఒకటి రెండురోజుల్లో నామరూపాలు లేకుండా పోవచ్చు.

ఈ సమ్మెలో ప్రజాసోషలిస్టు–కమ్యూనిస్టు రాజకీయాలు అంతరంగికంగా వున్నవని అంటారు. స్వదేశంవచ్చిన శ్రీ అశోకమెహతా సమ్మె విరమణకు కృషిజేసే సూచనలు కనబడుతున్నవి.

ఆంధ్రలో, ఒక్క విశాఖపట్టణంలో తప్ప, సమ్మె అని చెప్పుకోదగిన పరిస్థితులు లేవు.

### రాష్ట్రపతి శాసనం

రాజీ సంభావణలకు యిక అవకాశం లేదని తేలిపోయిన అనంతరం, రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ సమ్మెను నిషేధిస్తూ ఆర్డినెన్సు జారీజేశారు. సమ్మెలో పాల్గొన్నా, ప్రోత్సహించినా, సహాయపడినా ఆరుమాసాల శిక్ష, రెండువందల రూపాయల జరిమానా, లేక రెండూ విధించుటకు ఆర్డినెన్సులో అవకాశం కల్పించారు.

కేంద్ర హోంశాఖ అలాంటి నిషేధపుటుత్తరువులనే జారీచేసింది.

నిషేధాజ్ఞ సమ్మెను ఖద్దగించజాలదని, తాము సమ్మె చేయుడం న్యాయమని ఉద్యోగుల సంఘాల కార్యాచరణ సమితి ప్రకటించింది.

రాష్ట్రపతి వుత్తరువు అనంతరం పెక్కు సంఘాలు సమ్మెనోటీసును వుపసంహరించుకున్నవి. రైల్వే, పోస్టల్ సంఘాలుమాత్రం సమ్మెకే పమకట్టినవి.

### ప్రధాని విజ్ఞప్తి

ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూగారు సమ్మె విరమించుకోవలసిందిగా హృదయస్పర్శియైన, ఆవేదనాపూరితమైన ఒక విజ్ఞప్తిజేశారు.

"నాకు రెండు దృశ్యాలు కనబడుతున్నవి. 15 వేల అడుగులఎత్తున, రెండువారాలకుగాని చేరలేనంత అవకాశంలేని హిమపర్వతశ్రేణిపై నిలబడి, ప్రాణాలు తెగించి, మాతృభూమిని సంరక్షిస్తున్న సైన్యం ఒకదృశ్యం. ...ఇటువస్తే, దానికి పూర్తిగా భిన్నమైనదృశ్యం. కొన్ని తరగతుల కేంద్రప్రభుత్వోద్యోగులు సమ్మె చేస్తామని బెదరిస్తున్నారు. పరస్పరభిన్నంగా వున్న యీదృశ్యాలను నేను సమన్వయించుకోలేకున్నాను. ఒకవైపు దేశరక్షణలో ప్రాణాలనుసైతం తృణంగా ఒడ్డగల ధైర్యసాహసాలు; మరొకవైపు మనరక్షణకృషిని, మన ఆర్థికవ్యవస్థను బలహీనపరచగల, ఏమహోజ్వల భవిష్యత్తుకై మనం శ్రమిస్తున్నామో, దానిని అంధకారం చేయగల ప్రయత్నం!... ప్రకృతి విపర్యయాలను, మానవవిపత్తులను సరకుచేయక, ధైర్యంతో దేశరక్షణజేస్తున్న మనసైనికులకు ఆహారం అందకుండా నిలపదమా? విజయవంతమైన సమ్మె ఫలితం అది. ఆహారకొరతతో బాధపడే ప్రాంతాలకు అవి అందకుండా వుండదమా? అది ప్రజలకు సేవచేయడమౌతుందా? మనపరిశ్రమలకు, వ్యవసాయానికి అత్యంతావసరమైన బొగ్గువంటి పదార్థాలను సరఫరాకాకుండా నిలిపివేయడమా? మనదేశాన్ని, మనప్రజలను మొట్టడించే యీచర్య (సమ్మె) ను ఏవాదమైతేమాత్రం ఎట్లా సమర్థిస్తుంది?... ప్రజాభిప్రాయంనిమిత్తం మొన్ననే మూడవప్రణాళిక ముసాయిదా ప్రకటించాము. మనం, మన

—కొంప 12 వ పేజీలో

# నెల్లూరుజిల్లా పరిస్థితి

—0—

## రైల్వేలో సమ్మె లేదు : పోస్టల్‌లో విఫలమైంది : 8 మంది రైల్వేనాయకులు, ఒకపోస్ట్‌మాస్టర్ అరెస్టు

## కార్యాచరణ సమితి అధ్యక్షుడే సమ్మెలో పాల్గొనలేదు!

దేశంలో యితర ప్రాంతాల విషయం గురించి చెప్పలేముగాని, నెల్లూరు జిల్లాలో కేంద్రోద్యోగులు దాదాపు ఆరువేలమంది సుసంఘటితంగా వున్నారు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య సమష్టి కార్యాచరణ సంఘం పిలుపునుపురించి, యిక్కడగూడా ముఖ్యంగా రైల్వే వుద్యోగులు, తంతితపాల శాఖోద్యోగులు సమ్మెకట్టుటకే నిశ్చయించుకున్నారు. జిల్లాలోని నాల్గువేలమంది రైల్వే వుద్యోగులు దక్షిణభారత రైల్వేవుద్యోగుల సమాఖ్య – బిట్రగుంట బ్రాంచి సంఘంలో సభ్యులుగా వుంటున్నారు. నెల్లూరు జిల్లాలోని రెండువేలమంది పోస్టల్ వుద్యోగులు గూడ వివిధతరగతుల తంతితపాల వుద్యోగుల సంఘాలలో నూటికి నూరుపాళ్లు సభ్యులుగా చేరివున్నారు. నెల్లూరు మండల తంతితపాల శాఖల వుద్యోగుల సంఘాలు శక్తివంతమైనవనే ప్రతీతిగూడ కలదు. కనుకనే నెల్లూరుజిల్లాలో కేంద్రోద్యోగుల సమ్మె వుధృతంగా సాగవచ్చుననే అభిప్రాయం అధికారవర్గాల కుండినది. సమ్మెకట్టుటకు నెల్లూరు కేంద్రోద్యోగుల సమష్టి కార్యాచరణ సంఘంకూడ అన్ని ఏర్పాట్లు చేసుకొని వుండినది.

—కొరవ 6 వ పేజీలో

## ::: నిర్మల :::


| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | పౌను 1-కి | రూ. 3—50 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | ,, | రూ. 3—25 |
| హోటల్ బ్లెండెడ్ | ,, | రూ. 3—25 |
| స్పెషల్ వక్కపొడి | 1 వీశ | రూ. 13—00 |

వేయించిన కాఫీగింజలు - పచ్చి కాఫీగింజలు - అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు - సరసమైన ధరలకు దొరకును.

* వ్యాపారస్తులకు మంచి కమిషన్ ఇవ్వబడును *

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు టెలిఫోన్ :: 280 నెల్లూరు




కనిగిరి పంచాయతీ ఎన్నికలు

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు-జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యునిమధ్య పోటీ!

కనిగిరి పంచాయతీకి 18 తేది ఎన్నికలు జరుగనున్నవి. పంచాయతీ ఎన్నికలలో అధికారయుతంగా కాంగ్రెస్ పాల్గొనడం లేక పోయినా, యిక్కడ మండల కాంగ్రెస్ మాత్రం తన అభ్యర్థులను పెట్టి పోటీచేస్తున్నది. వీరితో కాంగ్రెస్ వాదులు, కాంగ్రెసేతరులు కలసి ఢీకొంటున్నారు. అంతేగాదు, మండల కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు ఒకే వార్డులో పోటీచేసుకొంటున్నారు. దీనిని కాంగ్రెస్-కమ్యూనిస్టు పోటీ అనేదానికంటే కాంగ్రెస్‌లోని రెండుముఠాలమధ్య పోట్లాట అంటే సమంజసంగా వుంటుంది. ఇందులో ఒకటి పాతకాంగ్రెస్, మరొకటి క్రొత్త కాంగ్రెస్. అయితే ఒకదానిలో కాంగ్రెస్ వాదులెక్కువ వుండవచ్చు; మరొకదానిలో కాంగ్రెసేతరులు అధికంగావచ్చు. అంతేగాని, యిందులో రాజకీయపార్టీల ప్రసక్తి వుంటుందని మేమనుకోము. ఏమైనా వ్యక్తిద్వేషాలతో కాంగ్రెస్‌వాదులు యితరపార్టీలవారికి చోటివ్వడం ఆత్మహత్యా సదృశంగా వుంటుంది. ఒకేవార్డులో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు – జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు పోటీచేసుకుంటే కాంగ్రెస్ పరువు ఏమవుతుందో గమనించండి. ఇరువురూ పెద్దలై కాంగ్రెస్ ప్రతిష్ఠ కాపాడవలసిందిగా లక్ష్మిరెడ్డి–రామసుబ్బారెడ్డి గారలను కోరుతున్నాము.

వార్డులవారీగా పోటీచేస్తున్న అభ్యర్థులు:-

1, 2 వార్డులు:- బి. రామసుబ్బారెడ్డి (రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుడు), గూడూరి యానాది; కందుల వెంకటరెడ్డి, యస్. బాఘరుసాహెబు.

3, 4 వార్డులు:- మాచర్ల మస్తాన్, కరాణాయిమాం; యస్. యం. గౌస్, యస్. రవూఫ్.

5 వ వార్డు:- కమ్మిసేని శ్రీరాములు, బి. సి. పుల్లయ్య (అడ్వొకేటు).

6 వ వార్డు:- గాదంశెట్టి చిన్నయ్య, బొగ్గరపు గురవయ్య.

7, 8 వార్డులు:- వి. వి. కొండయ్య, ఎ. [illegible] (రిజర్వుడు); వి. వి. లక్ష్మణ రావు, జి. జయరావు (రిజ)

9, 10 వార్డులు:- వై. సంగయ్య (మండల కాంగ్రెస్ అధ్యక్షుడు), ఎస్. సుబ్బరాయుడు; డి. లక్ష్మిరెడ్డి (జిల్లా కాంగ్రెస్ కార్యవర్గసభ్యుడు), ఎస్. బసవయ్య.

11 వ వార్డు:- యస్. పాచ్చామియ్యా, యస్. అల్లీసాహెబ్.

### వనమహోత్సవాలు

కొండపి పంచాయతీసమితి ఆధ్వర్యంలో ఆదర్శగ్రామం సేతివారిపాలెంలో వనమహోత్సవానికి సమితి వుపాధ్యక్షుడు శ్రీ నవ్వుల కోటయ్య, ప్రారంభోత్సవం జరిపారు. బి. డి. ఓ. శ్రీ యం. నరసింహారావుగారు వనమహోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. కోటయ్యగారు అల్పాహారవిందు చేశారు.

—భువనగిరి పురుషోత్తం.

* * *

కొండపి సమితిలో చేరిన మూలగుంటపాడులో 7 తేది, సమితి అధ్యక్షులు శ్రీ గుండవనేని పట్టాభిరామస్వామి చౌదరిగారి అధ్వర్యంలో వనమహోత్సవం జయావహంగా జరిగింది. బి. డి. ఓ. శ్రీ నరసింహారావు, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ గంగా ఆదెయ్య, సాంఘికవిద్యా ప్రచారకుడు శ్రీ వి. సి. కోటిరెడ్డి ప్రభృతులు చెట్లపెంపకాని

—కొరవ 8 వ పేజీలో



గత 30 తేది సిద్ధపురం కాలనీలో నిర్మాణమైన గృహాలకు కలెక్టరు శ్రీ యం. యం. బేగ్ ప్రవేశోత్సవం జరిపారు. కాలనీస్థాపకులు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు వుపన్యసిస్తున్నారు. కాలనీకి 200 ఎకరాల భూసౌకర్యం కల్గించిన మాజీ ఇంజనీరు శ్రీ సి. వి. నరసింహరావు (మధ్య), శ్రీ బేగ్ (చివర) గారలు ఆసీనులైవున్నారు.

## జనవాణి

### నిరుద్యోగ యువకులతో ఆరోగ్యశాఖాధికారుల పరిహాసము


గడచిన మార్చినెలలో మలేరియా సర్వీలెన్సు యిన్‌స్పెక్టర్ల వుద్యోగాలకు అప్లికేషన్లు పంపుకోవలసిందిగా ఆరోగ్యశాఖవారు పత్రికలలో ప్రకటించారు. అందుమీదట నిరుద్యోగులైన విద్యావంతులైన యువకులు చాలమంది ప్రజారోగ్యశాఖ డైరెక్టరుకు అప్లికేషన్లు పంపుకున్నారు.

దరఖాస్తుదార్లకు పంపిన ప్రాస్పెక్టస్‌లో ఆయిదేండ్లు ఉద్యోగకాలంగా పేర్కొనబడి వుంది. కనీసం 20 సంవత్సరాలు ఉద్యోగం నిర్వహిస్తానని బాండువ్రాసి యివ్వాలని కోరారు. దరఖాస్తుదారుడు 1-6-60 తేది నాటికి 25 సంవత్సరాలకులోపు వయస్సు కలిగివుండాలని అన్నారుగాని 18 సంవత్సరములకు పైబడి వుండాలని చెప్పలేదు.

రాయలసీమ – నెల్లూరు జిల్లాలకు సంబంధించిన దరఖాస్తుదారులందరూ కడపలో డిప్యూటీ హెల్తు రీజనల్ అసిస్టెంటు డైరెక్టరు (మలేరియా) కార్యాలయంలో జూన్ 26, 27 తారీఖులలో ఇంటర్వ్యూకు హాజరు కావలసినదిగా కోరబడగా దాదాపు, స్కూల్ ఫైనల్ మొదలు బి. ఏ. వరకు చదివినవారు 2000 మంది 25 తేదినాటికే ఇంటర్వ్యూకు వచ్చారు. జూన్ 26 తేది ఇంటర్వ్యూ ప్రారం

—కొరవ 9-వ పేజీలో


అశోకా రాయల్ టాల్క్ పౌడర్ డీలక్స్ నూతనోత్సాహానికి, మరులు గొలుపు పరిమళానికి



వేలాది సినీతారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన రాయల్ టాల్క్ పౌడరు, డీలక్సును ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొనుచున్నారు.

విజయా కెమికల్సు

35, క్లైవెన్స్ రోడ్డు, [illegible] - మద్రాసు-7.

స్టాకిస్టు:- రామా ఏజన్సీస్ - నెల్లూరు


## మల్లం ఆరోగ్య కేంద్రం

### —శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారిచే ప్రారంభోత్సవం

నాయుడుపేట పంచాయతీ సమితిలో చేరిన మల్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి హస్తవాసిగల పార్లమెంటు సభ్యుడు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు 4 తేది ప్రారంభోత్సవం జరిపారు. అస్వస్థత కారణంగా సమితి అధ్యక్షుడు రాలేనందున, ప్రముఖ వైద్యవ్యాపారి, మర్లపల్లి పంచాయతీ అధ్యక్షుడైన శ్రీ దువ్వూరు జయరామరెడ్డిగారు ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహించారు.

లక్ష్మీనరసారెడ్డిగారు మల్లాం వచ్చేయగానే పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కువ్వూరు కుమారస్వామిరెడ్డి, ప్రారంభోత్సవానికి చుట్టుప్రక్క గ్రామాలనుండి విచ్చేసిన రెండు వేలమంది ప్రజలు స్వాగతమిచ్చారు. సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పూజలనంతరం పెద్ద వుత్సవం జరిగింది.

సభావేదిక మనోజ్ఞంగా అలంకరించబడింది. కుమారస్వామిరెడ్డిగారు ఆహూతులను పరిచయం చేస్తూ, లక్ష్మీనరసారెడ్డిగారిని "పూర్ణపురుషుడు, పుణ్యపురుషుడు, తేజస్వి" అని అభివర్ణించారు. వారి దానగుణం ప్రాంతీయ కళ్యాణకేతనమని, [illegible] అన్నారు. శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు జిల్లాలోని యువశక్తి

—కొరవ 8-వ పేజీలో




దీర్ఘకాలమన్నికకు

మృదువైనవ్రాతకు

పూర్ణా ఇండస్ట్రీస్

గాంధీనగరం. విజయవాడ-2.

పూర్ణా పెన్

